క్లుప్తంగా

దివ్యాంగులకు 5శాతం కేటాయించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

భువనగిరి టౌన్ : పట్టణ పరిధిలోని సింగన్న గూడెంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో దివ్యాంగులకు 5శాతం కోటా కేటాయించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆయన నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రస్తుతం 2శాతం కోటా ఇస్తున్నారని దానిని 5శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌తో జీవనం సాగించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు రాజశేఖర్, నాగమణి, స్వప్న, అఫ్రీన్, పార్టీ నాయకులు షకీల్, రమేష్, సాయినివాస్, వాహేద్, రాకేష్, నవీన్, లతీఫ్ ఉన్నారు.

ధ్వజారోహణ పూజలు



ధ్వజారోహణ పూజల్లో పాల్గొన్న భక్తులు

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో కొనసాగుతున్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచమల్లు పద్మావతిశ్రీనివాస్, ఈట నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు సోంరమేష్, అశోక్‌కుమార్, వెంకటరెడ్డి, రాజేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

దివీస్ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు బ్యాగులు, బాటిళ్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బ్యాగులు, షూ, హార్లిక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్, వైద్యుడు శశిధర్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

తమ్మినేనికి అఖిలపక్ష నాయకుల వినతి



తమ్మినేని వీరభద్రానికి వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

యాదగిరిగుట్ట : పట్టణంలోని బస్టాండ్‌ను తరలించొద్దని, యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించి ఆటో కార్మికులను ఆదుకోవాలని చేస్తున్న తమ పోరాటానికి సీపీఎం పక్షాన మద్దతు తెలపాలని కోరుతూ అఖిలపక్షం నాయకులు సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని చౌటుప్పల్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మంగ నర్సింహులు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు మంద శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మహేందర్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి రాజమణి, డీసీసీ కార్యదర్శి సతీష్‌రాజ్, సాంబేష్, సీపీఎం మండల కార్యదర్శి పోశెట్టి తదితరులున్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు, పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు తమ స్వీయ అనుభవాలను పంచుకొన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టిరోడ్డుకు 'బీటీ' మోక్షం

- చొల్లేరు- చీమలకొండూర్ మధ్య చేపట్టనున్న బీటీ నిర్మాణం
- రూ.1.98కోట్ల నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



చొల్లేరు-చీమలకొండూర్ మధ్య ఉన్న మట్టిరోడ్డు

యాదగిరిగుట్ట రూరల్ : గుంతలమయంగా మారిన మట్టిరోడ్డును ప్రభుత్వం బీటీ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేసింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామం వద్ద నుంచి భువనగిరి మండలం చీమలకొండూర్ గ్రామం వరకు ఉన్న మట్టిరోడ్డుకు బీటీ మోక్షం కలగనుంది. దశాబ్దాలుగా మట్టి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు బీటీరోడ్డుతో సమస్యలు తీరనున్నాయి. చొల్లేరు- చీమలకొండూర్ గ్రామస్తులకే కాకుండా, మోత్కూరు నుంచి ఆలేరు ప్రాంతానికి, యాదాద్రికి వెళ్లే ప్రయాణికులకు ఈ రోడ్డుతో లబ్ధి చేకూరనుంది. రెండు మండలాల మధ్య ఈ రోడ్డు ఉండడంతో ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణంలో జాప్యం జరిగింది. ఇటీవల ప్రభుత్వం ఎట్టకేలకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఇరు గ్రామాల ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.1.98 కోట్లు మంజూరు..

చొల్లేరు గ్రామం నుంచి చీమలకొండూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి డీఎంఎఫ్ నిధులు రూ.1.98కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో 3కిలోమీటర్ల మేర మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టనున్నారు.

మట్టిరోడ్డుతో ఇక్కట్లు..

చీమలకొండూర్-చొల్లేరు గ్రామాల మధ్య గల మట్టి రోడ్డులో ప్రయాణంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణాలు సాగించలేక వాహనదారులు అవస్థలు పడాల్సివస్తుంది. చీమలకొండూరు నుంచి చొల్లేరుకు వెళ్లి చదువుకునే విద్యార్థులు వర్షాకాలంలో వారి బాధలు వర్ణనాతీతం. ఈ మట్టి రోడ్డులో కల్వర్టు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్డు మంజూరుతో సమస్యలు తీరనున్నాయి.

దశాబ్దాల కల నెరవేరనుంది



చీమలకొండూర్- చొల్లేరు మధ్య మట్టి రోడ్డుతో చాలా అవస్థలు పడతున్నాము. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే, మరీ ముఖ్యంగా వర్షాకాలంలో వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. రాత్రి సమయంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. దశాబ్దాల కల నెరవేరనుంది

– లగ్గాల మధు, ప్రయాణికుడు, చీమలకొండూర్

ఇబ్బందులు తీరనున్నాయి



మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చుతుండడంతో ఇరు గ్రామాలతో పాటుగా మోత్కూర్ నుంచి ఆలేరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా లబ్ధి చేకూరుతుంది. చీమలకొండూరు నుంచి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులతో పాటు, పాఠశాల విద్యార్థులకు, వాహనదారులకు ఇబ్బందులు తీరనున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– తోటకూరి బీరయ్య, సర్పంచ్, చొల్లేరు

కుమ్మరులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్

సంస్థాన్ నారాయణపురం : కుమ్మరులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహాన్ని సోమవారం ఆమె జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కుమ్మర ఆత్మ గౌరవ సభలో ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణదేవ రాయల కాలంలో వాల్మీకి రచించిన సంస్కృత రామాయణం తెలుగులోకి మొల్ల అనువదించారని తెలిపారు. కుమ్మరుల వృత్తి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించి ఆధునాతన పరికరాలు అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, కత్తుల లక్ష్మయ్య, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, కుమ్మరి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలివేరు అంజయ్య, చిలివేరు సంజీవ, రాష్ట్ర నాయకులు నడికుడి జయంతరావు, నాయకులు కృష్ణయ్య, వీరేశం, అంజయ్య, సురేష్, భిక్షం, యాదయ్య, తదితరులున్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరి టౌన్ : ప్రీతి హత్యకు కారణమైన వారిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కలెక్టరేట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్‌నాయక్ మాట్లాడారు. ప్రీతి హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలేజీ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీలను సస్పెండ్ చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. ధర్నాకు కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ కుడుదుల నగేష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు రోజురోజు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ధర్నాలో నాయకులు రవినాయక్, నగేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలతో మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : సర్కారు వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరిలోని సంజీవనగర్, బ్రాహ్మణవాడ, తారాకరామానగర్ ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను సోమవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో వైద్యం కోసం ప్రజలు చాలా దూరం వెళ్లాల్సి వచ్చేదని, బస్తీ దవాఖానాల ఏర్పాటుతో ఆ ఇబ్బందులు తప్పనున్నాయన్నారు. ఈ ఆస్పత్రుల్లో అన్ని రకాల ఓపీ సేవలతో పాటు పరీక్షలు నిర్వహించి 108 రకాల మందులు ఉచితంగా ఇస్తారని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇద్దరు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. అనంతరం ఆయన బస్తీ దవాఖానాలో పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య,పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు గోమారి సుధాకర్ రెడ్డి బీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు రాజశేఖర్, శ్రీనివాస్, హరికిషన్, జలీల్, సహదేవ్,చిరంజీవి, ఉమామహేశ్వర్ తదితరులు ఉన్నారు.

వేసవిలో నీటిఎద్దడి లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అశోక్

ఆలేరురూరల్ : వేసవిలో ప్రజలకు నీటిఎద్దడి లేకుండా చూడాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అశోక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో ఎలాంటి సమస్యలు ప్రస్తావించకుండానే గంటలోనే ముగించేశారు. సమావేశంలో పలువురు అధికారులు నివేదికలు చదివి వినిపించారు. దీంతో ప్రజాప్రతినిధులు అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. కొలనుపాకలో నీటి సరఫరా జరగడంలేదని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తూర్పుగూడెం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోతున్నామని, చేసిన పనులకు బిల్లులు రాక వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ గాజుల లావణ్య, ఎంపీటీసీలు జ్ఞానప్రకాష్, సొంట కవిత, బత్తుల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు వంగాల శ్రీశైలం, రామ్‌ప్రసాద్, జయమ్మ, అధికారులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబకు ఘన నివాళి



బొమ్మలరామారం : జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

బొమ్మలరామారం : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు బోనంకూర మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ, గుర్రాల లక్ష్మారెడ్డి, బేతాల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, శ్రీకాంత్‌గౌడ్, రామకృష్ణ, శంకర్, పాండు, రాములు, పోశెట్టి, వీరస్వామి, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్‌లో సోమవారం సర్పంచ్ బొమ్మరపు సురేష్ ఆధ్వర్యంలో కవియిత్రి మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, ఒరుగంటి రమేష్, వార్డుసభ్యులు సందీప్, రామస్వామి, అరుణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీతిరుమలనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనర్సింహచార్యులు సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను చీకటిమామిడి గ్రామం నుంచి ఆలయానికి వేదమంత్రోచ్ఛరణలు, భాజ భజంత్రీల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతాశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళిగౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దిన్, రమేష్‌గౌడ్, సాయిగౌడ్, సుధాకర్‌రెడ్డి, పాండు, శెట్టిగౌడ్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ మోటె రజితరాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ చక్రపాణి, డాక్టర్ ఉమారాణి, క్యాంపు కోఆర్డినేటర్ లక్ష్మణ్, అప్తామాలజిస్టు నవీన్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు.

వలిగొండ : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొడ్డుపల్లి ఉమాకృష్ణ కోరారు. సోమవారం మండలంలోని లింగరాజుపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోటే నరసింహ, ఉపసర్పంచ్ బొడిగ రాజు, వైద్యులు తేజస్విని, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అగ్ని గుండాలు



అగ్ని గుండాలలో నడుస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం తెల్లవారుజామున అగ్ని గుండాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షురాలు, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.వెంకటయ్య, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సంతోష్‌రెడ్డి, వెంకన్న, డి.అరవిందరాయుడు, బయ్యని రాజు, కృష్ణయ్య, అంజయ్య, యాదగిరి, శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో పంచాయతీ కార్మికుల నిరసన



రామన్నపేట : రామన్నపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు



సంస్థాన్ నారాయణపురం : వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు



ఆత్మకూరు(ఎం) : పల్లెర్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న పంచాయతీ సిబ్బంది

రామన్నపేట : కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామంలో చాలీచాలని వేతనంతో ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న గ్రామపంచాయతీ వాటర్‌మెన్ కొంగరి బాబు మృతికి సంతాపంగా సోమవారం రామన్నపేట పంచాయతీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కనీసవేతన చట్టం అమలుచేసి పంచాయతీ కార్మికులకు ఆదుకోవాలని, మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బందెల భిక్షం, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, భీంపాక ప్రవీన్, ఎల్లాజీ, గాదె ఎల్ల య్య, నర్సింహ, రమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామంలో వేతనాలు అందకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ కార్మికుడు కొంగరి బాబు మృతికి నిరసనగా సోమవారం మండలంలోని పల్లెర్ల గ్రామ పంచాయతీ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిబ్బంది నోముల స్వామి, మేడి యాదయ్య, పాపయ్య, వెంకటమ్మ, పద్మమ్మ, రేణుక, అనసూయ పాల్గొన్నారు.

మోటకొండూర్ : గ్రామపంచాయతీ సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలో జీపీ కార్మికుడు బాబు మృతి పట్ల మండలంలోని నాంచారిపేట గ్రామ సిబ్బంది సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భిక్షపతి, నర్సమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

వలిగొండ : ఆత్మహత్యకు పాల్పడిన పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి బ్రహ్మచారి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ వినోద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లింగస్వామి, మల్లేశం, శ్రీనివాస్, సురేందర్, నిర్మల పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఆత్మహత్యకు పాల్పడిన పంచాయతీ కార్మికుడు కొంగరి బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సంఘం ఆధ్వర్యంలో బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగులపల్లి బీరప్ప, మందుల మల్లేష్, అంజయ్య, స్వామి, తదితరలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : జీపీ ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న కార్మికుడి కుటుంబానికి రూ.25లక్షలు ఆర్థికసాయం అందించాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాని ఎంపీడీఓ రాములుకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మెర్గు యాదయ్య, లోడే యాదయ్య, చంద్రకాంత్, వెంకటేశం, రాములు, గాలయ్య, బద్దు, మహేష్ తదితరులున్నారు.

తుర్కపల్లి : కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామపంచాయతీ కార్మికుడు కొంగరి బాబు ఆరునెలలుగా వేతనాలు రాకపోవడంతో మనస్థాపానికి గురై గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అందుకు నిరసనగా సోమవారం మండలంలోని దత్తాయపల్లిలో పంచాయతీ కార్మికులు అతడి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వామిగౌడ్, కృష్ణయ్య, కరుణాకర్, పుష్పమ్మ, సత్తమ్మ, హేమలత పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



బీబీనగర్ : పడమటిసోమారంలో..



రామన్నపేట : కక్కిరేణిలో..

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రంగయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.కనకసేన, ఉపాధ్యాయులు జి.గణేష్, గోపాల్‌రెడ్డి, వి.యోగితాబాలి, ఎం.భార్గవి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుడిమల్కాపురం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మంజువాణిశ్రీ, ఎస్‌ఎంసీ చైర్మన్ నజీరుద్దిన్, రూప, యాదయ్య, వెంకటేశం, మమత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సవాలుగా మారిన మార్కెట్ చైర్మన్ ఎంపిక

వలిగొండ : వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఓ సవాలుగా మారింది. మార్కెట్ చైర్మన్ ఈసారి జనరల్‌కు రిజర్వ్ అయ్యింది. దీంతో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి బీసీ అభ్యర్థులకు చైర్మన్ పదవి కట్టబెట్టనున్నారనే సమాచారంతో మండలంలోని ఓసీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా భువనగిరిలో ఓ రెస్టారెంట్‌లో రహస్య సమావేశం నిర్వహించారు. ఓసీ అభ్యర్థికే కేటాయించాలని కోరుతున్నారు. గతంలో కూడా మార్కెట్ చైర్మన్ పదవి ఓసీ మహిళకు రిజర్వ్ కావడంతో అప్పుడు బీసీ మహిళకు చైర్మన్ పదవి కట్టబెట్టారని, ప్రస్తుతం చైర్మన్ పదవిని ఓసీ అభ్యర్థులకే కేటాయించాలని కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

నకిరేకల్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చర్యలు తీసుకోవాలని బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు సిలివేరు మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శేఖర్, అనిల్‌గౌడ్, చంద్రశేఖర్ ఉన్నారు.

వలిగొండ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, కృష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ఆలేరురూరల్ : టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బి.గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వడ్డెమాన్ విప్లవ్, నవీన్, ప్రశాంత్, ఉదయ్, శ్రీకాంత్, సంజయ్, సాయికుమార్, పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)లో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్స్ పరీక్షపేపర్ లీకేజీకి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 క్యాలెండర్‌ను సోమవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లికార్జున్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోందుగుల వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జమాల్, కార్యదర్శి మల్లికార్జున్, మధుమోహన్, సాయిరెడ్డి, ఇస్తారి, వసంత, సుజాత పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

తుర్కపల్లి : మండలంలోని గంధమల్ల, కొండాపూర్ గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సర్పంచ్ మచ్చ వసంతాశ్రీనివాస్‌గౌడ్ సొంత నిధులతో సోమవారం దివ్యాంగులకు బస్‌పాస్ లు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గొడుగు శోభచంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పద్మ, రేణుక, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం

బొమ్మలరామారం : గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ కళ్యాణి పాండునాయక్ అన్నారు. మండలంలోని నాయకునితండాలో హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మాచన్‌పల్లి సర్పంచ్ వట్టిపల్లి సుదర్శన్, ఆశ్రయం సంస్థ, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ప్రేంచందర్‌రెడ్డి, పీఏసీఎస్ జక్కడి జంగారెడ్డి, సర్పంచ్ శ్రీహరి, జైపాల్‌రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, భిక్షం తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, నాయకులు పద్మ, కోల శిరీష, లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటలను కలిసిన మాజీ ఎంపీపీ

యాదగిరిగుట్ట : బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. సత్యనారాయణ త్వరలో బీజేపీలో చేరనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేతో కలిసి మాట్లాడినట్లు తెలిసింది.

విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

భువనగిరి : పదోతరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని స్టాన్‌ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కర్నాల శ్రీనివాస్ అన్నారు. ఫిబ్రవరి 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పట్టణ అధ్యక్షుడు రాహుల్, కార్యదర్శి శివ, ప్రశాంతి పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య తదితరులు ఉన్నారు.